Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం 02/10/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మహాత్మా గాంధీ నిరాడంబరత




**టీ మీడియా, అక్టోబర్ 1 , ఢిల్లీ బ్యూరో :** ప్రస్తుత కాలంలో ఒక ఇంటిని నిర్మించడానికి లక్షలాది రూపాయల ఖర్చవుతుంది. అయితే దాదాపు తొమ్మిది దశాబ్దాల క్రితం భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ వంద రూపాయల్లోనే తాను నివసించే ఇంటిని (కుటీరాన్ని) నిర్మించాలని షరతు విధించారు. అది కూడా అదే ఊరిలో లభించిన సామగ్రితోనే కుటీరాన్ని కట్టాలని కోరారు. జాతిపిత విధించిన ఈ షరతు ఆయన జీవన విధానానికి నిదర్శనంగా నిలిచింది. దేశ స్వాతంత్ర్య పోరాటంలో సేవాగ్రామ్‌లోని ఈ కుటీరానికి చాలా ప్రాధాన్యం ఉంది. ఈ కుటీరం నుంచే గాంధీ వ్యక్తిగత సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలకు వ్యూహరచన చేశారు. దేశంలోని ప్రముఖులు, విదేశీ ప్రతినిధులు, సామాన్యులు ఇలా చాలా మంది ఈ కుటీరంకు తరలివచ్చారు. ఒక రకంగా చెప్పాలంటే సేవాగ్రామ్‌లోని ఈ కుటీరం అప్పటి భారతావని అనధికార రాజధానిగా మారిపోయింది. గాంధీ ఇక్కడి నుంచే గ్రామీణాభివృద్ధి, గ్రామీణ పరిశ్రమలు, వృత్తులు, కళలు, వ్యవసాయోత్పత్తుల్లో వినూత్న పద్ధతులు, శాస్త్రీయ పరిశోధన, గ్రామాల్లో స్వచ్ఛత, అంటరానితనం నిర్మూలన లాంటి కార్యక్రమాలను చేశారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు 2 డీఏలు

- డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు ప్రత్యేక పాలసీ
- ఎల్‌నినో పరిస్థితులపై అఖిలపక్ష సమావేశం
- తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

**టీ మీడియా, అక్టోబర్ 1 ,హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగులో ఉన్న డీఏల్లో రెండింటిని మంజూరు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బకాయిలను వాయిదాల్లో చెల్లిస్తారు. ఆర్థికంగా భారమైనప్పటికీ ఇటీవల ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ మంజూరుకు నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనివల్ల ప్రభుత్వంపై ఏటా 2,500 కోట్ల రూపాయల భారం పడనుందని అయినప్పటికీ ఉద్యోగుల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సుమారు నాలుగు గంటల పాటు కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయం**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున కరవు మండలాలను ప్రకటించి తగిన సాయం అందించాలని కేంద్రాన్ని తెలంగాణ కేబినెట్ కోరింది. త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు దిల్లీకి మంత్రుల బృందం వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా సుమారు 7,800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలను రాష్ట్ర మంత్రివర్గం మంజూరు చేసింది. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్ పాలసీని మంత్రివర్గం ఆమోదించింది. వివిధ కేటగిరీల్లోని భూముల క్రమబద్ధీకరణ కోసం కొత్తగా దరఖాస్తులు స్వీకరించేందుకు వచ్చే మంత్రివర్గ




సమావేశంలో చర్చించాలని నిర్ణయించింది.

**ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ**

రాష్ట్రంలో ఎల్?నినో పరిస్థితులపై కేబినెట్?లో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరువు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. అఖిలపక్షంతో పాటు రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణులతో భేటీలు ఏర్పాటు చేసి ఉపశమన చర్యలపై సలహాలు సూచనలు స్వీకరించాలని సీఎం తెలిపారు. కరువు మండలాలు ప్రకటించడంతో పాటు రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి కేబినెట్ విజ్ఞప్తి చేసింది.

ఎల్‌నినో పరిస్థితులతో గణనీయంగా పెరిగిన విద్యుత్తు వినియోగంపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రంలో సాధారణంగా రోజుకు 15వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో 19 వేల 892 మెగావాట్ల డిమాండ్ కు చేరింది. ఈ నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా కోతల్లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, అవసరమైన మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక (మిగతా 2లో)

# రెచ్చిపోతున్న ఆక్రమణదారులు



- అటవీ స్థలాల కబ్జాకు చెట్లు నరికివేత

**టీ మీడియా, అక్టోబర్ 1 , అల్లూరి జిల్లా:** ఆక్రమణలు అదుపు తప్పిపోతున్నాయి. కేవలం ఇళ్లు, స్థలాల ఆక్రమణలే కాకుండా తీరప్రాంతానికి రక్షణ కవచంలా నిలిచే చెట్లు కూడా లక్ష్యంగా మారుతున్నాయి. తుపానుల సమయంలో వరదలు, భూసార కోతను అడ్డుకునే సహజ అడ్డంకులుగా పనిచేసే తాటి తోటలు, సరుగుడు, జీడిమామిడి చెట్లను కొందరు వ్యక్తులు విచక్షణారహితంగా నరికివేసి, అక్రమంగా తొలగించి, ఆ భూమిని ఆక్రమిస్తున్నారు. వారు చెట్లను నరికి, ఆ కలపను విక్రయించి లాభం పొందుతున్నారు. మరోవైపు ఈ ప్రాంతాలను పర్యవేక్షించాల్సిన అటవీ శాఖ అధికారులు, ఈ వ్యవహారం తమ పరిధిలోకి రాదని చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

**అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న ఆక్రమణదారులు**

అల్లూరి జిల్లాలోని అచ్యుతాపురం, రాంబిల్లి, ఎస్. రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలను తొమ్మిది బ్లాకులుగా విభజించారు. ఇవి మొత్తం 963.75 హెక్టార్ల తీరప్రాంత అటవీ భూమిని కలిగి ఉన్నాయి. ఈ తీరప్రాంత అటవీ భూములను రక్షించడానికి, మొక్కల పెంపక కార్యక్రమాలను నిర్వహించడానికి, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో 53 అటవీ సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. 556 హెక్టార్లలో సరుగుడు, కొబ్బరి తోటలను పెంచారు, కాలక్రమేణా అవి పెద్ద చెట్లుగా ఎదిగాయి. అయితే పర్యవేక్షణ లోపం కారణంగా, ఈ చెట్లు ఆక్రమణదారుల గొడ్డలి వేటుకు బలయ్యాయి.రాంబిల్లి శివార్లలోని వడపాలెం తీరం సమీపంలో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తాటి తోటలను నరికివేశారు. నరికిన చెట్లను ఒకచోట చేర్చి తగులబెట్టారు. (మిగతా 2లో)

# దివేగర్ బీచ్‌లో విషాదం..



- సముద్రంలో మునిగి 8 మంది విద్యార్థులు మృతి

**టీ మీడియా, అక్టోబర్ 1 , రాయ్‌గఢ్ :** మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దివేగర్ బీచ్‌కు (మిగతా 2లో)

# ‘రాహుల్ అతిపెద్ద మోసగాడు’



- కాంగ్రెస్ విమర్శలకు బీజేపీ కౌంటర్

**టీ మీడియా, అక్టోబర్ 1 , ఢిల్లీ బ్యూరో :** ఎన్నికల సంఘం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. రాహుల్ అతిపెద్ద మోసగాడని, అబద్ధాలు, తప్పుడు సమాచారంపై ఆధారపడే నకిలీ రాజకీయ నాయకుడని మండిపడింది. (మిగతా 2లో)

# సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- మళ్లీ నిరసనలు: దీప్కే వార్నింగ్

**టీ మీడియా, అక్టోబర్ 1 , ఢిల్లీ బ్యూరో :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్?ఐఆర్?) ప్రక్రియకు సంబంధించి వెలువడిన వార్తా కథనాల దృష్ట్యా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్? కుమార్ రాజీనామాను చేయాలని ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) డిమాండ్ చేసింది. లేని పక్షంలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం హెచ్చరించారు. అక్టోబర్? 2 నుంచి దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు. ముంబయి ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో దీప్కే ఈ మేరకు వ్యాఖ్యానించారు.ఎస్?ఐఆర్? ప్రక్రియపై ఎన్నికల కమిషన్‌లో విభేదాలున్నాయంటూ ఇటీవల మీడియాలో వార్తలు వెలువడ్డాయి. దీంతో రాజకీయపరంగా తీవ్ర దుమారం రేగింది. ఎన్నికల కమిషనర్లు (మిగతా 2లో)





# ఉద్యోగులు, పెన్షనర్లకు 2 డీఏలు

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7 వేల 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది.

కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలు ఇవే

ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పునస్సమీక్షించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.ఈపీసీ విధానంలో చేపట్టిన ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉంటే వాటిని రద్దు చేయాలని నిర్ణయం10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.తెలంగాణలో డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు ప్రత్యేక పాలసీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.కోహెడలో వరల్డ్ క్లాస్ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు కోసం 650 కోట్ల రూపాయలు మంజూరు

# రెచ్చిపోతున్న ఆక్రమణదారులు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి తెలిసినప్పటికీ పంచాయతీ రాజ్, రెవెన్యూ సిబ్బంది అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడానికి బదులుగా ఆక్రమణదారులకు సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. అటవీ శాఖ అధికారులు ఇటీవల ఆ ప్రాంతాన్ని పరిశీలించినప్పటికీ ఆక్రమణదారుడిపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. రాంబిల్లి, సీతాపాలెం ప్రాంతాలలో 134 హెక్టార్లలో మొక్కలు నాటారు. అయినప్పటికీ తీరప్రాంత అటవీ భూములను రక్షించాల్సిన స్థానిక గ్రామస్తులే తాటి తోటలను నరికివేస్తూ తమకు తాముగా ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటున్నారు.

**విఫలమవుతున్న అధికారులు**

పాయకరావుపేట మండలంలోని రాజానగరం, రాజవరం, గజపతినగరం, వెంకటనగరం, రత్నాయంపేట తీరప్రాంతాల్లో గతంలో సరుగుడు మొక్కలను నాటారు. అటవీ శాఖ అధికారులు పూర్తిగా పెరిగిన చెట్లను వేలం వేసి విక్రయించడంలో విఫలమవుతున్నారు. దీనివల్ల స్థానికులు వాటిని నరికి తరలించుకుపోతున్నారు. పాల్మాన్‌పేట, కోర్లాయంపేట, పెంటకోట ప్రాంతాల్లోని తీరప్రాంత భూములను హాచరీల (చేపల/రొయ్యల పెంపక కేంద్రాల) ఏర్పాటు పేరుతో ఆక్రమించి, అక్కడ షెడ్లు, చిన్న నిర్మాణాలను చేపడుతున్నారు.నక్కపల్లి మండలంలోని చిన్న టీనార్ల, పెద్ద టీనార్ల, రాజయ్యపేట గ్రామాలకు సమీపంలో గతంలో సరుగుడు, తాటి తోటలు ఉండేవి. ఇప్పుడు ఆ తోటల మధ్య గుడిసెలు, చిన్న షెడ్లు నిర్మించారు. అంతేకాకుండా ఈ ప్రాంతాలను 'జిరాయితీ' (ప్రైవేట్ వ్యవసాయ) భూములతో కలిపి సాగు చేస్తున్నారు. అటవీ శాఖ భూమిలో బోరుబావులను కూడా తవ్వారు. రెండేళ్ల క్రితం జీడిమామిడి చెట్లను అక్రమంగా నరికివేశారు. దీనిపై వివాదం తలెత్తినప్పటికీ కనీసం కేసు కూడా నమోదు కాలేదు.

# దివేగర్ బీచ్‌లో విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

పిక్నిక్ కోసం వెళ్లిన విద్యార్థుల్లో ఎనిమిది మంది సముద్రంలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అక్కడ విషాద ఛాయలు అలుముకున్నాయి. పుణె జిల్లాలోని ఓ ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన మొత్తం 48 మంది విద్యార్థులు సరదాగా గడిపేందుకు దివేగర్ బీచ్‌కు వెళ్లారు. ఈ క్రమంలో కొందరు విద్యార్థులు సముద్రంలో ఈతకు వెళ్లారు. అయితే సముద్ర ప్రవాహం ఒక్కసారిగా ప్రమాదకరంగా మారడంతో ఎనిమిది మంది విద్యార్థులు గల్లంతయ్యారు.తోటి విద్యార్థులు సమాచారం అందించడంతో పోలీసులు, స్థానికులు వెంటనే రంగంలోకి దిగారు. సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు గల్లంతైన ఎనిమిది మంది విద్యార్థుల మృతదేహాలను వెలికితీశారు.సముద్ర ప్రవాహాన్ని అంచనా వేయలేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు, ప్రమాదానికి దారితీసిన పూర్తి కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# సీఈసీ రాజీనామా చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పది నెలల కాలంలో కనీసం 14 సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆరోపణలు వచ్చాయి. అయితే, ఈ అంశంపై అనేక ప్రతిపక్ష పార్టీలు జ్ఞానేశ్? కుమార్‌పై విమర్శలు గుప్పించాయి. సీఈసీ రాజీనామాను డిమాండ్ చేశాయి. ఇది జరిగిన కొద్దిరోజులకే ఎన్నికల సంఘం పూర్తి స్థాయి సమావేశం నిర్వహించింది. ఓటర్ల జాబితాల ఎా×=తో సహా అన్ని నిర్ణయాలను ముగ్గురు సభ్యుల కమిషన్ ఏకగ్రీవంగా తీసుకుందని ఈసీ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్?) శివసేన (యూబీటీ) అక్టోబర్ 4న ముంబయిలో ఈసీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీని చేపట్టనున్నాయి.

**సీఈసీపై మమతా విమర్శలు**

ఇదిలా ఉండగా, సీఈసీ జ్ఞానేశ్? కుమార్?పై బంగాల్? మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్? అధినేత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జ్ఞానేశ్ కుమార్?ను 'వానిష్? కుమార్'(అదృశ్యం చేసే వ్యక్తి) అని సంబోధించారు. ప్రజల హక్కులను మాయం చేసిన ఆయన్ను ప్రజలు ఎన్నటికీ క్షమించరని వ్యాఖ్యానించారు. అలాగే, బంగాల్‌లో ఓటర్ల తొలగింపు జరిగిందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా టీఎంసీ గెలిచిన ప్రాంతాల్లోనే అధిక సంఖ్యలో ఓటర్ల తొలగింపులు జరిగాయని దుయ్యబట్టారు. అయితే, బంగాల్‌లో నిర్వహించిన ఎస్?ఐఆర్? ప్రక్రియను టీఎంసీ మొదటి నుంచీ వ్యతిరేకించిందని, ఆ ప్రక్రియను కేంద్రీకృత విధానంలో నిర్వహించిందని ఆరోపించారు. "ఈ విషయంపై మేం కోర్టుకు వెళ్లాం, కానీ న్యాయం దక్కలేదు. బాధితులైన 100 మందితో కలిసి ఈసీని కలిసేందుకు వెళ్లాం, కానీ వారు మమ్మల్ని అవమానించారు" అని మమత ఆరోపించారు. ఇక, కేంద్ర ప్రభుత్వం 2023లో ప్రవేశపెట్టిన 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం' లోని కొన్ని నిబంధనలపై మమత ప్రశ్నలు లేవనెత్తారు.

# 'రాహుల్ అతిపెద్ద మోసగాడు'

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ లౌకికవాదానికి గానీ, రాజ్యాంగానికి గానీ రక్షకుడు కాదని కేవలం ఆయన తన కుటుంబ ప్రయోజనాలకు మాత్రమే రక్షకుడని బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ విమర్శించారు. ఫామ్-6లో మార్పులపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు.

కట్టుకథలు, తప్పుడు సమాచారం సృష్టించడం రాహుల్‌కు అలవాటుగా మారిందని రాజీవ్? చంద్రశేఖర్? వ్యాఖ్యానించారు. హిట్లర్ ప్రచారమంత్రి జోసెఫ్ గోబెల్స్ సిద్ధాంతాన్ని రాహుల్? నరనరాన జీర్ణించుకున్నారని ఎద్దేవాచేశారు. గతంలో ఈవీఎంలు హ్యాక్ అయ్యాయని, ప్రజాస్వామ్యం అపహరణకు గురవుతోందని రాహుల్ చేసిన ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ గెలిచిన ఎన్నికలతోనే పదేపదే తప్పని తేలిపోయాయని చంద్రశేఖర్ గుర్తుచేశారు.

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్‌లో గిరిజన కుటుంబాలను కలిసేందుకు వెళ్తున్న రాహుల్ గాంధీ, తన సొంత నియోజకవర్గమైన వయనాడ్ సమస్యల గురించి ఎందుకు ప్రస్తావించడం లేదని చంద్రశేఖర్? ప్రశ్నించారు. "వయనాడ్‌లో గిరిజనుల కోసం కార్యక్రమాలు ఎందుకు చేపట్టడం లేదు? వయనాడ్‌లోని షెడ్యూల్డ్ తెగల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదు? కేరళంలో 'ఛాత్రోం కీ గూంజ్' వంటి కార్యక్రమాలు ఎందుకు నిర్వహించడం లేదు? అలాగే, ఆయన సోదరి ప్రియాంకా గాంధీ కేరళంకు ఎందుకు రావడం లేదు?" అని ఆయన ప్రశ్నించారు.

ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీ ఎప్పుడూ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తుంటారని చంద్రశేఖర్? విమర్శించారు. భారత ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందన్న మాట అవాస్తవమని, ప్రభుత్వం అంబానీ, అదానీల కోసమే పనిచేస్తుందని చేసిన ఆరోపణ కూడా అబద్ధమేనని తెలిపారు. మరోవైపు, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్? కుమార్‌పై ప్రతిపక్ష నాయకులు చేసిన ఆరోపణలకు చంద్రశేఖర్ గట్టిగా బదులిచ్చారు. "సీఈసీ జ్ఞానేశ్? కుమార్‌ను బీజేపీ ఏజెంట్ అని పిలుస్తారు. కానీ ఎస్ఐఆర్ ప్రక్రియ ఎంత ముఖ్యమో కేరళంలోని కాంగ్రెస్ నేతలే గతంలో చెప్పారు" అని చంద్రశేఖర్? వ్యాఖ్యానించారు.

# 1991లో కేసు.. 35 ఏళ్లుగా పరారీ

● పెయింటర్‌గా మారిన రౌడీ షీటర్

**టీ మీడియా, అక్టోబర్ 1 , హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ పాతబస్తీలో 35 ఏళ్లుగా పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరిగిన రౌడీ షీటర్ ఇల్యాస్ బిన్ హుస్సేన్ యాఫైని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. 1991లో హత్యాయత్నం కేసులో ఇతడిపై రౌడీ షీట్ నమోదైంది. పెయింటర్‌గా వేర్వేరు రాష్ట్రాల్లో దాక్కున్న ఇల్యాస్‌ను చార్మినార్ టాస్క్‌ఫోర్స్ బృందం చాకచక్యంగా పట్టుకుంది. ఈ అరెస్ట్ పాతబస్తీ పోలీసింగ్‌లో చర్చనీయాంశమైంది.




1991లో కేసు.. 35 ఏళ్లుగా పరారీ! పెయింటర్‌గా మారిన రౌడీ షీటర్‌ను చివరకు ఎలా పట్టుకున్నారంటే?।

హైదరాబాద్ పాతబస్తీలో పోలీసులకు చిక్కకుండా ఏకంగా 35 ఏళ్ల పాటు తప్పించుకు తిరిగిన ఓ రౌడీ షీటర్‌ను చార్మినార్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. 1991లో రౌడీ షీట్ ఓపెన్ అయింది నాటి నుంచి పోలీసుల రికార్డుల్లో ఉన్నప్పటికీ.. ఇన్నేళ్లుగా అతడు పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటూ వచ్చాడు. చివరకు పెయింటర్ అవతారం ఎత్తి వివిధ రాష్ట్రాల్లో తిరుగుతున్న అతడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. బర్కాస్‌లోని సలాలాకు చెందిన 54 ఏళ్ల ఇల్యాస్ బిన్ హుస్సేన్ యాఫై 1991లో చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఓ హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసు నేపథ్యంలో అతడిపై చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ తెరిచారు. అయితే రౌడీ షీట్ తెరిచిన తర్వాత ఇల్యాస్ పోలీసులకు అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో అతడి పేరు పోలీసుల రికార్డుల్లో 'అవుట్ ఆఫ్ వ్యూ' రౌడీ షీటర్‌గా కొనసాగింది.

విదేశాలకు వెళ్లి.. తిరిగి వచ్చాక ప్లాన్ మార్చి..

పోలీసుల విచారణలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉపాధి కోసం ఇల్యాస్ విదేశాలకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. భారత్‌కు తిరిగి వచ్చిన అతడు.. తనపై పోలీసుల నిఘా ఉందనే కారణంతో ఒకే ప్రాంతంలో ఎక్కువకాలం ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు పోలీస్ విచారణలో తేలింది. పెయింటింగ్ పనిని వృత్తిగా ఎంచుకుని వివిధ రాష్ట్రాల్లో తిరుగుతూ జీవనం సాగించినట్లు పోలీసులు తెలిపారు.ఇలా 35 ఏళ్ల పాటు పోలీసుల కళ్లకు చిక్కకుండా జీవించిన ఇల్యాస్.. చివరకు హైదరాబాద్‌కు వచ్చినట్లు టాస్క్‌ఫోర్స్‌కు సమాచారం అందింది. దీంతో అతడి కదలికలపై నిఘా పెట్టిన చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం.. సెప్టెంబర్ 28న అతడిని అరెస్ట్ చేశారు.

1991 నుంచి కొనసాగుతున్న రౌడీ షీట్

1991లో హత్యాయత్నం కేసు.. ఆ తర్వాత రౌడీ షీట్.. అక్కడి నుంచి 'అవుట్ ఆఫ్ వ్యూ'.. ఇలా పోలీసుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి దాదాపు మూడున్నర దశాబ్దాల తర్వాత పోలీసులకు చిక్కడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 54 ఏళ్ల వయస్సులోనూ పెయింటర్‌గా పనిచేస్తూ వివిధ ప్రాంతాల్లో తిరుగుతున్న ఇల్యాస్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారుఈ ఆపరేషన్ చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు పర్యవేక్షణలో జరిగింది. ఎస్సైలు కె. రామారావు, ఎం. మహేష్, ఎం. మధు, పీసీ టి. ప్రశాంత్‌తో పాటు చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం, చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ఈ చర్య చేపట్టారు. 35 ఏళ్లుగా కనిపించకుండా ఉన్న రౌడీ షీటర్.. చివరకు టాస్క్‌ఫోర్స్ నిఘాకు చిక్కడం పాతబస్తీ పోలీసింగ్‌లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# చందా నాయక్ సేవలు మరువలేనివి

● కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన మృతి తీరని లోటు

● సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంత్‌రావు

**టీ మీడియా,అక్టోబర్01,సింగరేణి(కారేపల్లి):**



కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నిబద్ధత కలిగిన కార్యకర్త గుగులోత్ చందా నాయక్ అని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంత్‌రావు,పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు.చందా నాయక్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.సింగరేణి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన సీపీఐ నాయకుడు చందా నాయక్ సంస్మరణ సభను గురువారం తండాలో నిర్వహించారు.సభకు హాజరైన భాగం హేమంత్‌రావు,సురేష్ చందా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందా నాయక్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పనిచేశారని గుర్తుచేశారు.గ్రామశాఖలో కీలకపాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు.పేదలు,పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతున్నారని,చందా నాయక్ కూడా అదే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్లో భాగస్వామయ్యారని పేర్కొన్నారు.ఆయన భౌతికంగా దూరమైనా ఆలోచనలు,పోరాట స్ఫూర్తి కొనసాగుతాయని అన్నారు.చందా నాయక్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి,పోటు కళావతి,తాటి నిర్మల,చిన్నంశెట్టి భూషయ్య,పుచ్చకాయల శ్రీ ని వా స్ , ద ళ్ సి ం గ్ , రా య ం ల రామారావు,అమీర్‌జానీ,భాగ్యనగర్ తండా శాఖ కార్యదర్శి బావుసింగ్,కౌలియా హరిసింగ్,రవి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలి

● గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

**టీ మీడియా,అక్టోబర్01,సింగరేణి(కారేపల్లి):**




గిరిజనులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసి,వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.గురువారం కారేపల్లిలో అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సంఘం మండల మహాసభలో జిల్లా అధ్యక్షుడు బానోత్ బాలాజీ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు.గిరిజన తండాల్లో మౌలిక వసతులు,విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని కోరారు.కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించడంతో పాటు ఎకరం భూమి కేటాయించి సేవాలాల్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని,గిరిజన యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.అక్టోబర్10,11 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలకు గిరిజనులు,సంఘం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వీరభద్రం పిలుపునిచ్చారు.మహాసభలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు,సీఐటీయూ మండల కన్వీనర్ కే.నరేంద్ర,బానోత్ బన్సీలాల్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ నాయక్,వాంకుడోత్ రాందాస్ నాయక్,భూక్యా రమేష్,తోపియా నాయక్,మాలోత్ బాలు నాయక్,బానోత్ శ్రీను,భూక్యా రాంబాబు,ధరావత్ రవికుమార్,బానోత్ వెంకటేశ్వర్లు,అజ్మీరా రామదాసు,ధరావత్ వినోద్ కుమార్,మాలోత్ శ్రీను,అజ్మీరా శ్రీను,వాంకుడోత్ బాబురావు,రవి నాయక్, వాంకుడోత్ ధడసింగ్,నునావత్ వెంకన్న,కిషన్,భూక్యా రాజేష్,బానోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లీ లో రైతు విజ్ఞాన కేంద్ర స్థల పరిశీలన

**టీ మీడియా, అక్టోబరు 1 ,పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం లోని అయ్యవరిపల్లి గ్రామ శివారులోని 40 ఎకరాల స్థలంలో రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి గురువారం స్థల పరిశీలన చేశారు 280 281 16 సర్వే నెంబర్లలో అర్ ఐ రాఘవేందర్ రావు జి పి వో భూపాల్ అగ్రికల్చర్ కో ఆర్డినేటర్ నవత పరిశీలించారు రైతులకు ఆధునిక సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు ఈ విజ్ఞాన కేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు ఈ కేంద్రానికి కృషి చేసిన శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి కి రైతులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో వరసగా వలసల జోరు



**టి మీడియా, అక్టోబర్1, ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండలం యంవెంకటాయపాలెం గ్రామంలో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వివిధ అభివృద్ధిని చూసి గ్రామంలోని వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డిఆధ్వర్యంలో సీపీఎం సిపిఐ తెరాస పార్టీ నాయకులు,భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం , జిల్లా కాంగ్రెస్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షురాలు మందపల్లి నాగమణి , మండల నాయకులు మునిగంటి నరసింహారావు , జాయిన్ అయ్యిన వారు రెంటాల స్వామిదాసు, ముల్లా గిరి నరసింహారావు, గుమ్మడి ప్రవీణ్, రోషణ గోపి, సంగిచెట్టి ఉపేందర్, రెంటాల రామలింగం,దండు విద్యాచరణ్ కొలిచలం వెంకటేష్, దుంపల సురేష్, దాసరి ఉపేందర్, నవీన్, మోర నారాయణ, కుడితిట్టి రవి సునీత పెరుమాళ్ళ రాజేష్, కందుల రాజు, గడదాసు విజయ కుమార్, ఎలాబత్తిని ఉపేందర్, ఎస్కే జాకీర్, ముళ్లగిరి భాస్కర్లి తదితరులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**▶▶| మృతుల కుటుంబ సభ్యులకు ఓదార్పు**

**టీ మీడియా,అక్టోబర్01,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం పర్యటించి ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా కల్పించారు.విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు వల్లభనేని గురువయ్య,భాగ్యనగర్ తండాకు చెందిన సీపీఐ నాయకుడు గుగులోతు ధారాసింగ్(చందా)దశదిన కర్మలకు రాములు నాయక్ హాజరయ్యారు.మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గురువయ్య, ధారాసింగ్‌ల సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,సర్పంచ్ భూక్యా లక్ష్మణ్,వార్డు సభ్యులు భూక్యా కిషన్,గుగులోతు నాగేశ్వరరావు,నాయకులు అజ్మీరా వీరన్న,వాంకుడోత్ నరేష్,భూక్యా రాంకిషోర్,మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్,భూక్యా రాజేష్,గుగులోతు హారుతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురవయ్యకు ప్రముఖుల నివాళి

**▶▶| ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు**



**టీ మీడియా,అక్టోబర్01,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షులు వల్లభనేని గురవయ్య సంస్మరణ కార్యక్రమం గురువారం విశ్వనాథపల్లిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు హాజరై గురవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్సీ తాతా మధు,వైరా మాజీ ఎమ్మెల్యేలు లావుడ్యా రాములు,బానోత్ చంద్రావతి,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్,గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సీపీఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు (డీవీ) తదితరులు గురవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం గురవయ్య కుమారులు,మాజీ జిల్లా ఆర్టీఏ సభ్యులు వల్లభనేని రామారావు,వల్లభనేని చందర్‌రావులను పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.సంస్మరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేణు,ముత్యాల సత్యనారాయణ,వున్నం వీరేందర్,ముత్యాల వెంకట అప్పారావు,రావూరి శ్రీనివాసరావు,బానోత్ రాందాస్,తాత వెంకటేశ్వర్లు,అజ్మీర వీరన్న,కాంగ్రెస్ నాయకులు తోటకూరి రాంబాబు,సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి,సీపీఐ నాయకులు పోటు కళావతి,పుచ్చకాయల వెంకటేశ్వర్లు,వడ్డె వెంకటేశ్వర్లు,సీపీఐ(ఎం) నాయకులు రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించాలి



**▶▶| గురుకులంలో భోజనం, వసతి,పరిశుభ్రతపై ఆరా**

**▶▶| ఆకస్మిక తనిఖీ చేసిన భద్రాద్రి జోనల్ అధికారి పి.అపర్ణ**

**టీ మీడియా,అక్టోబర్01,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లిలోని శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలను భద్రాద్రి జోన్ జోనల్ అధికారి పి.అపర్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల,కళాశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య,వసతి,భోజనం,ఆరోగ్య సంరక్షణతో పాటు మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో జోనల్ అధికారి నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం భోజనం అందుతోందా,ఆహార నాణ్యత ఎలా ఉంది,వసతి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా అనే వివరాలను ఆరా తీశారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నట్లు విద్యార్థినులు ఆమెకు తెలిపారు.అనంతరం గురుకులంలో జరుగుతున్న ఎస్ ఏ–1 పరీక్షల నిర్వహణను పరిశీలించారు.పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.డైనింగ్ హాల్,కిచెన్‌తో పాటు పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.క్యాంపస్ పరిసరాల్లో పెరిగిన గడ్డిని తొలగించి ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితమైన,పరిశుభ్రమైన వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను నిరంతరం అందుబాటులో ఉంచాలని జోనల్ అధికారి పి.అపర్ణ సిబ్బందికి స్పష్టం చేశారు.

# రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడు శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**టీ మీడియా,అక్టోబర్01,సింగరేణి(కారేపల్లి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి‘రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు’అందుకున్న కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు తమ్మిశెట్టి శ్రీనివాస్ ను కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు ఘనంగా సన్మానించారు.కళాశాల ప్రిన్సిపల్ నోముల.విజయకుమారి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి శ్రీనివాస్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యాబోధనలో శ్రీనివాస్ చూపుతున్న అంకితభావం,విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమన్నారు.రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు రావడం శ్రీనివాస్‌కే కాకుండా కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కూడా గర్వకారణమని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి,అసోసియేట్ ప్రెసిడెంట్,సింగరేణి మండల ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,శాంతినగర్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు,చర్ల కళాశాల ప్రిన్సిపల్ నరేందర్,టీఐజీఎల్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీపీ గణేష్,టేకులపల్లి కళాశాల ప్రిన్సిపల్ పవన్,జిల్లా హౌసింగ్ బోర్డు అధ్యక్షుడు శేష ప్రసాద్,సుధారాణి,వేణు, దుర్గాప్రసాద్, పార్థసారథి, యాకయ్య,ఓరుగంటి వనిత, బాబురావు, రాంబాబు, లక్ష్మీనారాయణతో పాటు కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం



**టీ మీడియా, అక్టోబర్ 1 ,కూసుమంచి:** గ్రామాలలో పలు రకాల అభివృద్ధి పనులు జరిపేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన సభలు నిర్వహించి, వి బి జి రాంజీ పథకం కింద వికసత్తు గ్రామపంచాయతీ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సామాజిక పటం, సహజ వనరుల పటం ను ప్రజల భాగస్వామ్యంతో గీయించి పనులను గుర్తించడం జరిగింది. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి గ్రామాల్లో పర్యటిస్తూ అభివృద్ధి పనులను నమోదు చేశారు. ఆ యా గ్రామాలలో ఇంకుడు గుంటలు, ఫారం ఫండ్స్ ,వరద కాలువలు , పంట కాలువలు, క్యాటిల్ షెడ్, భూమి చదును చేయడం వంటి అభివృద్ధికి పనులను గుర్తించడం జరిగింది. మండలంలోని పాలేరు, గురువాయిగూడెం, నేలపట్ల, ఈశ్వర మాదారం, పెరిక సింగారం, నాయకన్ గూడెం,మంగలి తండా, లోకియా తండ, గైగొల్లపల్లి, సంధ్యా తండా తదితర గ్రామాలలో పనులను గుర్తించారు. ఈ కార్యక్రమంలోపాలేరులో గ్రామ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు, గురవాయి గూడెం గ్రామ సర్పంచ్ బానోతు బిక్షం నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాలిత్య కుశ, ఇన్చార్జి సెక్రటరీ రాజశేఖర్, ఈసీ కరుణ, టీఏ భవాని, వార్డ్ మెంబర్లు గోపి రాము, బత్తుల నరసయ్య, కందుల విజయ, షేక్ రంజాన్, బానోతు సతీష్ నాయక్, పాలకుర్తి దుర్గారావు, బానోతు పద్మ, పుట్టపర్తి రమాదేవి, గ్రామ దీపికలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ తీరుపై సర్పంచ్ అసంతృప్తి

**టీ మీడియా,అక్టోబర్ 01, అశ్వాపురం:** అశ్వాపురం గ్రామంలో ఆయుర్వేదిక్ హాస్పిటల్ సెంటర్ వద్ద ఓ హెచ్ ఎస్ ఆర్ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

అశ్వాపురం గ్రామపంచాయతీ హెడ్‌క్వార్టర్ పంచాయతీ కావడంతో గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వ్యాపార సంస్థలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థలు అధికంగా ఉన్నాయని సర్పంచ్ తెలిపారు. వీటితో పాటు గ్రామ జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి వినియోగం కూడా ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

గతంలో గ్రామంలోని మూడు నీటి ట్యాంకులకు మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా అయ్యేదని, ప్రస్తుతం లో–ప్రెజర్ కారణంగా కేవలం రెండు ట్యాంకులకు మాత్రమే నీరు అందుతుండటంతో అవసరాలకు సరిపడా నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ సమస్యపై గతంలో పలుమార్లు మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. పదిహేను రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నీటి సరఫరా పునరుద్ధరించకపోవడంపై సర్పంచ్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

హెడ్‌క్వార్టర్ పంచాయతీగా ఉన్న అశ్వాపురంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మూడు ట్యాంకులకు పూర్తిస్థాయిలో నీరు



అందేలా లో–ప్రెజర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.

ఇకనైనా అధికారులు సమస్యపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై రోడ్డుపైకి వచ్చి ధర్నా చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందని సర్పంచ్ హెచ్చరించారు. ప్రజల తాగునీటి సమస్యను అత్యవసరంగా పరిగణించి అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు.

# పౌష్టికాహారంతో ఆరోగ్యం



**టీ మీడియా ,అక్టోబర్ 1 ,కూసుమంచి:**
సరైన సమయంలో పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యం వంతులుగా ఉంటారని గురువాయిగూడెం గ్రామ సర్పంచ్ బానోతు బిక్షం నాయక్ అన్నారు. గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం ఆయన పోషణ మాసం ఉత్సవాలను ప్రారంభించి, అన్నప్రాసన అక్షరాభ్యాసం చేశారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు అంగన్వాడి సేవలు వినియోగించుకుంటూ, పోషకాహారం ద్వారా పోషక విలువలు పొందాలని ఈ సందర్భంగా సర్పంచ్ బిక్షం నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్చల, అంగన్వాడి టీచర్ సారాబుట్ల వెంకటలక్ష్మి, బానోతు సునీత, పంచాయతీ కార్యదర్శి కుశ, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ఊరట




### పాస్ మార్కుల నిబంధనపై సీబీఎస్ఈ కీలక నిర్ణయం

**టీ మీడియా,అక్టోబర్ 01 హైదరాబాద్:**
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10వ తరగతి బోర్డు పరీక్షల ఉత్తీర్ణత ప్రమాణాల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. 2026–27 విద్యా సంవత్సరంలోనూ గతంలో ఉన్న పాస్ మార్కుల విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించింది. దీంతో విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో తప్పనిసరిగా 33 శాతం మార్కులు సాధించాల్సిన అవసరం ఉండదు. అన్ని సబ్జెక్టుల్లో కలిపి కనీసం 33 శాతం మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత సాధించే ప్రస్తుత విధానమే కొనసాగుతుందని స్పష్టం చేసింది. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రశ్నపత్రాల రూపకల్పన, మూల్యాంకన విధానంలోనూ ఎలాంటి మార్పులు ఉండవని తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది.

ప్రతి సబ్జెక్టులో 33 శాతం మార్కుల నిబంధన వెనక్కి

గతంలో ప్రకటించిన 2026–27 సెకండరీ స్కూల్ కరిక్యులమ్‌లో మూల్యాంకనానికి సంబంధించి కొత్త విధానాన్ని ప్రతిపాదించింది. దీని ప్రకారం 10వ తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షలతో పాటు అంతర్గత మూల్యాంకనంలోనూ ప్రతి సబ్జెక్టులో కనీసం 33 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుందని పేర్కొంది. అయితే తాజాగా ఈ నిబంధనను జదీూజు వెనక్కి తీసుకుంది. దీంతో గత విద్యా సంవత్సరం మాదిరిగానే మొత్తం సబ్జెక్టుల మార్కులను పరిగణనలోకి తీసుకుని ఉత్తీర్ణత నిర్ణయించనున్నారు. అంటే ఒక విద్యార్థి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టుల్లో 33 శాతం కంటే తక్కువ మార్కులు సాధించినప్పటికీ, అన్ని సబ్జెక్టుల్లో కలిపి అవసరమైన 33 శాతం మార్కులు సాధిస్తే పాస్ అయ్యే అవకాశం ఉంటుంది.

ఆన్–స్క్రీన్ మార్కింగ్‌పై విమర్శలు

జదీూజు ఇటీవల అమలు చేస్తున్న ఆన్–స్క్రీన్ మార్కింగ్ విధానంపై వచ్చిన విమర్శలు కూడా తాజా నిర్ణయానికి కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. మూల్యాంకనంలో కొన్ని అసమానతలు కనిపించాయని ఉపాధ్యాయ వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమైనట్లు సమాచారం. ఒక ఉపాధ్యాయుడి అభిప్రాయం ప్రకారం.. విద్యార్థులు సాధారణంగా అంతర్గత మూల్యాంకనంలో 20 మార్కులకు సుమారు 15 మార్కుల వరకు పొందుతుంటారు. బోర్డు పరీక్షలో 80 మార్కులకు 18 మార్కులు సాధించినా, మొత్తం మార్కులను పరిగణనలోకి తీసుకుంటే 33 శాతం ఉత్తీర్ణత ప్రమాణాన్ని అందుకునే అవకాశం ఉంటుంది. ప్రతి సబ్జెక్టులో విడిగా 33 శాతం మార్కులు తప్పనిసరి చేస్తే ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆన్–స్క్రీన్ మార్కింగ్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత 12వ తరగతి ఉత్తీర్ణత శాతంపై విమర్శలు వచ్చినట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో 10వ తరగతి పాస్ మార్కుల నిబంధనలో మార్పును జదీూజు వెనక్కి తీసుకోవడానికి ఇదొక కారణమై ఉండొచ్చని కొందరు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ కారణాన్ని జదీూజు అధికారికంగా తన నిర్ణయానికి ప్రధాన కారణంగా ప్రకటించలేదు. కాబట్టి ఈ అంశాన్ని అధికారిక కారణంగా పరిగణించాల్సిన అవసరం లేదు.

# నేను నాలుగు భాషల్లో తిడతా



### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టీ మీడియా,అక్టోబర్ 1 హైదరాబాద్ :**
అమెరికాలో తాను ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బులతో 2006లోనే ఒక హోటల్ పెట్టినట్లు బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నాడు ఒక హోటల్ పెడితే, ఇప్పుడు మూడు హోటళ్లు అయ్యాయని వివరించారు. తాను రాజకీయాల్లో లేకపోయింటే వాటిని పది హోటళ్లు చేసేవాడినని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో తన అఫిడవిట్‌లో పెట్టిన సమాచారాన్నే సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల సభలో చెప్పారన్నారు. తన హోటళ్లకు సీఎం నిన్న ఫ్రీ పబ్లిసిటీ ఇచ్చారని అన్నారు. తెలంగాణ భవన్?లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

పోలీసులు తప్ప ఎవరూ లేరు

తన బండారం బయటపెడతానని, శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలు నిన్న సిరిసిల్లకు వెళ్లారని కేటీఆర్ చెప్పారు. అంతమంది పోలీసులు ఎందుకు అరెస్టులు ఎందుకు? అని ప్రశ్నించారు. సీఎం సభలో పోలీసులు తప్ప ఎవరూ లేరని విమర్శించారు. అమెరికాలో ఎవరి పనులు వారే చేసుకుంటారన్న ఆయన, అమెరికాలో బాత్‌రూమ్‌లు కడిగితే తప్పా? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి కాపీ కొట్టి డిగ్రీ పాసయ్యారని ఎద్దేవా చేసిన కేటీఆర్ సీఎం ఒక్క భాషలో తిడితే తాను నాలుగు భాషల్లో తిడతానన్నారు. రేవంత్‌రెడ్డి గోకినా గోకకపోయినా తాను మాత్రం గోకుతూనే ఉంటానని చెప్పారు. రేవంత్‌రెడ్డి టీడీపీని మటాష్ చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని మరో 20, 30 ఏళ్ల వరకు అధికారంలోకి రాకుండా చేస్తున్నారని చెప్పారు.

రేవంత్‌రెడ్డి 8 ఏళ్లు డిగ్రీ చదివారు

కేసీఆర్ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, కేంద్రమంత్రి, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారని, తన తాతకు వందల ఎకరాలు ఉండేవని కేటీఆర్ పునరుద్ఘాటించారు. కేసీఆర్ చదివిస్తే చదువుకున్నానని, రేవంత్‌రెడ్డికి మాత్రం చదువు రాలేదన్నారు. అందరూ డిగ్రీ మూడేళ్లు చదివితే రేవంత్‌రెడ్డి మాత్రం 8 ఏళ్లు చదివారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మాదిరి ప్రజలపై పడి దోచుకోలేదన్న కేటీఆర్? తాను సంపాదించుకున్న డబ్బుతో వ్యాపారం చేశానన్నారు. అలా చేయడం తప్పా? అని ప్రశ్నించారు.

# నర్సింగ్ విద్యార్థిని హరిణి హత్య కేసు

### ఛేదించిన జూలూరుపాడు పోలీసులు



**టీ మీడియా,అక్టోబర్ 1 ,జూలూరుపాడు :**
ప్రేమను నిరాకరించిందన్న కోపంతో ఓ ఉన్మాది రెచ్చిపోయాడు. ఎనిమిదేళ్లుగా వెంటతిరిగిన యువతి తనను దూరం పెడుతోందని కక్ష పెంచుకున్నాడు. ఏకంగా బైక్ గేర్ వైరుతో గొంతు బిగించి కిరాతకంగా హతమార్చాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెంలో సంచలనం సృష్టించిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని ఇంద్రవెల్లి హరిణి (18) హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. వెంగన్నపాలెం గ్రామానికి చెందిన సతీష్, రాజేశ్వరి దంపతుల కుమార్తె హరిణి, నిందితుడు దేవరకొండ పవన్ కుమార్ గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పవన్ కుమార్ ఎలాంటి పని చేయకుండా మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతుండడంతో హరిణి ఇటీవల అతడిని దూరం పెట్టింది. ఈ క్రమంలో ఏడాది క్రితం ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో పంచాయతీ సైతం జరిగింది.పవన్ కుమార్ ప్రవర్తన సరిగా లేనందున తమ కూతురు హరిణిని ఇచ్చి పెళ్లి చేయలేమని ఆమె కుటుంబ సభ్యులు తేల్చిచెప్పారు. అయినా పవన్ తీరు మారలేదు. తరచూ ఆమె వెంటపడుతూ వేధింపులకు గురిచేయడం మొదలుపెట్టాడు. దీంతో విసిగిపోయిన హరిణి, అతడి ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేయడంతో పాటు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను సైతం మార్చేసింది. తనను పూర్తిగా దూరం పెడుతోందన్న అక్కసుతో పవన్ కుమార్ దారుణానికి ఒడిగట్టాడు. సెప్టెంబర్ 22న మధ్యాహ్నం సమయంలో వెంగన్నపాలెంలోని హరిణి ఇంటికి వెళ్లాడు. అప్పటికే ఇంట్లో ఉన్న ఆమెతో వాగ్వాదానికి దిగాడు. తనను ఎందుకు కాదంటున్నావని నిలదీశాడు. ఆమె ఎంతకీ అంగీకరించకపోవడంతో ఆవేశానికి గురైన పవన్ తన వెంట తెచ్చుకున్న బైక్ గేర్ వైరుతో హరిణి మెడకు గట్టిగా బిగించి దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని ఇంటి పక్కన ఉన్న మెట్ల పక్కన సందులో పడేసి అక్కడి నుండి పరారయ్యాడు.

?పోస్టుమార్టం రిపోర్టుతో వెలుగులోకి

కూతురు విగతజీవిగా పడి ఉండడాన్ని చూసిన తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు జూలూరుపాడు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే పోస్టుమార్టం నివేదికలో యువతి మెడకు వైరు లాంటిది బిగించి చంపినట్లు వైద్యులు నిర్ధారించడంతో పోలీసులు దీనిని హత్య కేసుగా మార్చి దర్యాప్తు వేగవంతం చేశారు.

?బైక్ కోసం వచ్చి పోలీసులకు చిక్కిన నిందితుడు

నిందితుడు పవన్ కుమార్ తన గ్లామర్ బైక్‌ను ఒంటిటిగుడిసె రోడ్డులోని సీతారామ ప్రాజెక్టు కాల్వ వద్ద ఎవరికీ కనిపించకుండా దాచిపెట్టాడు. అక్కడి నుండి నేరుగా విశాఖపట్నం పారిపోయాడు. ఆ తర్వాత తిరుపతి వెళ్లి, అక్కడినుంచి తిరిగి ఖమ్మం చేరుకున్నాడు. వేరే ప్రాంతానికి వెళ్లి రాపిడో నడుపుకుంటూ బతుకుదామన్న ఉద్దేశంతో, తాను దాచిపెట్టిన బైక్ తీసుకునేందుకు జూలూరుపాడు వచ్చాడు. పక్కా సమాచారంతో నిఘా పెట్టిన పోలీసులు, ప్రాజెక్ట్ కాల్వ వద్ద బైక్ తీసుకునేందుకు వచ్చిన నిందితుడు పవన్‌ను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతడి నుండి హత్యకు ఉపయోగించిన బైక్ గేర్ వైర్, ఒక గ్లామర్ బైక్, రెండు మొబైల్ ఫోన్లు, హత్య సమయంలో నిందితుడు ధరించిన షర్ట్‌ను సీజ్ చేశారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన జూలూరుపాడు పోలీసు సిబ్బందిని డీఎస్పీ ఆదినారాయణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సిఐ శ్రీలక్ష్మి, ఎస్ఐ జీనత్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 6 నెలల్లో 25.66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

### వచ్చే ఆరు నెలల్లో 40 మిలియన్ టన్నుల టార్గెట్

**?టీ మీడియా,అక్టోబర్ 1 , గోదావరిఖని :**
సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి సాధించడంలో వెనుకబడుతోంది. 2026–27 ఆర్థిక సంవత్సరంలో ముగిసిన మొదటి ఆరు నెలల్లో కేవలం 25.66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని భావిస్తున్న సింగరేణికి ఈసారి కూడా ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొదటి ఆరు నెలల్లో కేవలం 25.66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగడంతో రానున్న ఆరు నెలల్లో 39.34 మిలియన్ టన్నుల భారీ బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ఏర్పడింది. మొదటి ఆరు నెలల్లో నెలకు సరాసరిగా కేవలం నాలుగు మిలియన్ టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి జరిగితే వచ్చే ఆరు నెలల్లో నెలకు సరాసరిగా 6.6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన పరిస్థితి నెలకొంది. సెప్టెంబర్ నెలలో 4126824 ట న్నుల లక్ష్యానికి గాను 4484890 టన్నులు (109%) సాధించి కొంత ఉరట కల్పించినప్పటికీ... రానున్న రోజుల్లో భారీ బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది మొదటి ఆరు నెలలతో పోలిస్తే ఈ ఏడాది ఆరు నెలల్లో 2.22 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనుకబడి ఉండడం సింగరేణి ఆందోళన చెందడానికి కారణం అవుతుంది.ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గడిచిన ఆరు నెలల్లో కొత్తగూడెంలో 526000 టన్నుల లక్ష్యాన్ని గాను 267655 టన్నులు( 51 శాతం ) ఎస్పీఎల్ లో 5816000 టన్నులకు గాను 7776992 టన్నులు (134%) ఇల్లందులో 1373000 తన్నులకు గాను 910136 టన్నులు (66%) మణుగూరులో 4468000 ట న్నులకు గాను 6175526 టన్నులు (138%) బెల్లంపల్లిలో 1400000 కు గాను 1553136 (111%) మందమర్రిలో 1171500 కు గాను 848496 (72%) శ్రీరాంపూర్ లో 2731500 కు గాను 1210046 (44%) రామగుండం–1 లో 1887400 గాను 1190797 (63%) రామగుండం–2లో 3926300 కు గాను 3985000 (101%) రామగుండం–3లో 1575000 కు గాను 1025719 (65%) అడ్రియాలలో 160300 కు గాను 40226 (31%) భూపాలపల్లిలో 1833200 కు గాను 672954 (37%) సాధ్యమైంది.మొత్తం సింగరేణిలో 26868200 టన్నులకు గాను 25665083 (96%) సాధించింది. గత ఏడాది మొదటి ఆరు నెలల్లో 27890914 టన్నులు సాధిస్తే ఈసారి 25665083 కి తగ్గి 2225831 టన్నులు వెనుకబడి ఉంది. వచ్చే ఆరు నెలల్లో ప్రతిరోజు రెండు లక్షల ఇరవై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తేనే నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధ్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిర్దేశిత లక్ష్యాలు సాధ్యం కాకుంటే లాభాలపై తీవ్ర ప్రభావం పడుతుందని దీని ద్వారా సింగరేణి ఇబ్బందులు ఎదుర్కొంటుందని భావిస్తున్నారు.



# ఏపీలో స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

● పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం

**టీ మీడియా, అక్టోబర్ 1 ,అమరావతి బ్యూరో :**
రాష్ట్రంలో 100 పట్టణ స్థానిక సంస్థలు, 13,313 పంచాయతీలు, 9,983 ఎంపీటీసీ, 661 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఓటర్ల జాబితాల ప్రచురణ, వాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్ల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను రాష్ట్ర పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు పూర్తి చేశాయి. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి అధికారులు నివేదించారు.

కోర్టు కేసులు తేలాక

వివిధ స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయగానే ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. పెండింగ్‌లోని కోర్టు కేసులు తేలాక మిగిలిన 23 పట్టణ స్థానిక సంస్థలు, మరో 38 గ్రామ పంచాయతీల్లోనూ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తారు. అక్టోబరు–డిసెంబరు మధ్య మున్సిపల్, పంచాయతీరాజ్ సంస్థల్లో ఎన్నికలు పూర్తి చేసి కొత్త ఏడాది ప్రారంభం నాటికి కొత్త పాలకవర్గాలు కొలువుదీరాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు చకచకా ఏర్పాట్లు చేశారు. న్యాయపరమైన అవాంతరాలను అధిగమించి ఈ నెల మొదటి వారంలోగా రిజర్వేషన్లు ఖరారు చేసే యోచనతో ప్రభుత్వం ఉంది. ఆ వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

ఈ నెల మొదటి వారంలో



ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల మొదటి వారంలో వెలువడే అవకాశం ఉందన్న సమాచారంతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ క్షేత్రస్థాయిలో కమిషనర్లు, ఎన్నికల సిబ్బందిని సమాయత్తం చేస్తోంది. ఇందుకోసం మొదటి ప్రాంతీయ సదస్సు విశాఖపట్నంలో బుధవారం ప్రారంభమైంది. రాజమహేంద్రవరం, గుంటూరు, అనంతపురాల్లోనూ వీటిని నిర్వహించనున్నారు. సిబ్బందికి శిక్షణ కూడా అందిస్తున్నారు.

తెలంగాణ నుంచి మరో 30 వేలు

ఎన్నికల నిర్వహణకు జిల్లాలకు లక్ష బ్యాలెట్ బాక్సులు పంపుతున్నారు. ఇప్పటికే 30 వేల వరకు చేరుకున్నాయి. పురపాలక, పంచాయతీరాజ్‌శాఖలు 50 వేల కొత్త బాక్సులు సేకరించాయి. పాతవి 20 వేలు వరకు ఉన్నాయి. తెలంగాణ నుంచి మరో 30 వేలు తెప్పిస్తున్నారు. మొదట పుర ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున నగరాలు, పట్టణాలకు ప్రాధాన్యమిస్తున్నారు. వంద పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఈ ఎన్నికల్లో అదనంగా 736 డివిజన్లు, వార్డులు ఏర్పాటయ్యాయి. పునర్విభజన ప్రక్రియలో భాగంగా 3,206 డివిజన్లు, వార్డుల సంఖ్యను 3,942కు పెంచారు.

# స్పోర్ట్స్ స్కూల్లో చెత్తాచెదారం



● రోగాల బారిన విద్యార్థులు

**టీ మీడియా,అక్టోబర్ 1 , హనుమకొండ:**
కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం.. పట్టించుకోని అధికారుల తీరు విద్యార్థులకు శాపంగా మారింది. పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించాల్సిన విద్యార్థులు పేరుకుపోయిన చెత్త చెదారంతో సావాసం చేస్తున్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాల్సిన విద్యార్థులు రోగాల బారిన ఇంటికెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. తమ పిల్లలు ఇలాంటి వాతావరణంలో ఉండాల్సి రావడం బాధాకరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తూతూమంత్రంగా ఉత్తుత్తి స్పోర్ట్స్ స్కూల్

కాంగ్రెస్ ప్రభుత్వం తూతూమంత్రంగా ఉత్తుత్తి స్పోర్ట్స్ స్కూల్ హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభించారు. ఇంకా ఇప్పటివరకు ఎలాంటి జీవో ప్రకటించలేదు.అరకొర వసతులు సమకూర్చి నెట్టుకొస్తున్నారు. రెండేళ్లుగా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్పోర్ట్స్ పాఠశాలలో పారిశుధ్య పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తోంది. దీంతో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు క్రీడలతో పాటు నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన పాఠశాల ఆవరణలోనే చెత్త పేరుకుపోవడం పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు..

చెత్త కారణంగా దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో పాటు దుర్వాసన వస్తోందని చెబుతున్నారు. అపరిశుభ్రత కారణంగా విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు ఎటువైపు కన్నెత్తి చూడడం లేదని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్పోర్ట్స్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ‘డొక్కా సీతమ్మ భోజన పథకం’పై ధరల ప్రభావం



● వేలాది విద్యార్థులకు అవస్థలు

**టీ మీడియా,అక్టోబర్ 1 ,అమరావతి బ్యూరో :**
బడి పిల్లల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం’ నిర్వహణ ప్రస్తుతం కత్తిమీద సాములా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుండటం, ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో పథకం అమలు ప్రశ్నార్థకంగా మారుతోంది. వంటనూనె, కందిపప్పు, గ్యాస్, ఉల్లిపాయలు, కూరగాయల ధరలు అనూహ్యంగా పెరుగుతుండటంతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించడం నిర్వాహకులకు అసాధ్యంగా మారుతోంది. ఈ ధరల ప్రభావం నేరుగా భోజన నాణ్యతపై పడుతుండటంతో వేలాది మంది విద్యార్థులు అవస్థలు పడాల్సి వస్తోంది.ప్రస్తుతం మార్కెట్ రేట్లతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం పాత పద్ధతిలోనే వంట ఛార్జీలను చెల్లిస్తోంది. 1 నుంచి 5వ తరగతి విద్యార్థికి రోజుకు గరిష్ఠంగా రూ.7, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు రూ.10, ఆపై తరగతుల వారికి రూ.17 చొప్పున మాత్రమే ఇస్తున్నారు. మార్కెట్‌లో ఏ వస్తువు ధర చూసినా మండిపోతుంటే, ప్రభుత్వం ఇచ్చే ఈ అరకొర నిధులతో నాణ్యమైన పౌష్టికాహారం ఎలా అందించగలమని నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌ని బట్టి ధరలను సవరించకపోవడమే ఈ దుస్థితికి కారణమని వాపోతున్నారు.

అప్పులు తెచ్చి మరీ వంటలు

వైఎస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా దాదాపు 60 వేల మందికి పైగా విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. అయితే నిధుల విడుదల విషయంలో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం పథకం పాలిట శాపంగా మారింది. జిల్లాలో గత 3 నెలలుగా వంట ఛార్జీల బకాయిలు చెల్లించలేదు. బిల్లులు రాకపోయినా, విద్యార్థులు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో వంట కార్మికులు అప్పులు తెచ్చి మరీ వంటలు వండుతున్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోతే వడ్డీలకు తెచ్చి ఎంతకాలం భారం మోయాలని వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఒకేసారి ధరలను ఖరారు చేయడం కాకుండా, మార్కెట్ ధరలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మెనూ ఛార్జీలను సవరించాలని క్షేత్రస్థాయి నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) నేతృత్వంలో తరచూ మార్కెట్ ధరలపై సమీక్ష జరిపి, వంట ఛార్జీలను పెంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోతే, మధ్యాహ్న భోజన పథకం మరింత కుంటుపడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# సీఈసీ రాజీనామా చేసి అప్రూవర్‌గా మారాలి



● మోదీ, షా పై విచారణకు రాహుల్ డిమాండ్

**టీమీడియా, న్యూఢిల్లీ :**
దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశం ప్రస్తుతం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. అధికార, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతూనే ఉన్నాయి. కొద్ది రోజులుగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమి పార్టీలు, ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం లక్ష్యంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఈ సర్ ప్రక్రియను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ముగ్గురూ కలిసి సర్ ప్రక్రియ ద్వారా ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని, ఇది దేశద్రోహం కిందికే వస్తుందని ఆరోపించారు. ఇదే సమయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి అప్రూవర్‌గా మారాలని, మోదీ– షా ద్వయంపై దర్యాప్తు జరగాలని కూడా ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కర్ణాటక బెళగావిలో ఓటర్ల పేర్ల తొలగింపు కుట్రకు సంబంధించి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

బెళగావిలో 15 వేల ఓటర్ల పేర్ల తొలగింపు ఆరోపణ

సెప్టెంబర్ 22, 23, 24 తేదీల్లో కేవలం 3 రోజుల్లోనే బెళగావిలో సుమారు 15 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించడానికి ప్రయత్నం జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనికి సంబంధించి వేలాది ఫారం– 7 దరఖాస్తులు వెల్లువెత్తాయని, ఎక్కువగా బీజేపీని వ్యతిరేకించే ముస్లింలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన ఓటర్లను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. సర్ ప్రక్రియలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని గతంలో చేసిన ఆరోపణల్ని రాహుల్ మరోసారి ప్రస్తావించారు. కర్ణాటక కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతున్నారని, అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ పేర్కొన్నారు.

‘ఓట్ చోరీపై దేశం తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతోంది. అయినా బీజేపీ– ఈసీ బహిరంగంగానే ఏం చేస్తుందో చూడండి. కర్ణాటకలోని బెళగావిలో దాదాపుగా 15 వేల మంది ఓటర్ల పేర్లను ఒక్క దెబ్బతోనే తుడిచిపెట్టే కుట్ర ప్రయత్నం జరిగింది. 3 రోజుల్లోనే ఓటర్ల జాబితా నుంచి ఎన్నో పేర్లను తొలగించడానికి ఫారం– 7 దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆటోమేటెడ్ వ్యవస్థల ద్వారా ఫిల్ చేసి బీజేపీని ఎక్కువగా వ్యతిరేకించే ముస్లింలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఓటర్ల పేర్లను తొలగించే కుట్ర జరిగింది. ఇలా రెప్పపాటులో లక్షలాది మంది పేర్లు ఓటర్ల జాబితా నుంచి మాయమవుతాయి. మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్ ముగ్గురూ కలిసి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ దేశద్రోహమే. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి అప్రూవర్‌గా మారాలి. మోదీ– షా పై విచారణ జరగాలి.’
– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేత

సర్‌పై ఇండియా కూటమి ఆందోళనలు

ఇదిలా ఉండగా సర్ ప్రక్రియపై బుధవారం రోజు ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన 19 రాజకీయ పార్టీల నేతలు సుదీర్ఘంగా సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అక్టోబర్ 2–8 మధ్య జిల్లాల స్థాయిలో సేవ్ డెమోక్రసీ మార్చ్‌లు నిర్వహించాలని నిర్ణయించింది. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలంతా కలిసి కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. ఓటర్ల జాబితా సవరణపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి తమ అభ్యంతరాలను తెలియజేయాలని కూటమి నిర్ణయించింది. రాబోయే ఎన్నికలన్నింటినీ ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ ద్వారానే నిర్వహించాలనే డిమాండ్‌ను మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. సర్ ప్రక్రియకు సంబంధించి సుప్రీం కోర్టులో ఉన్న కేసుల్ని వేగవంతం చేయాలని కూడా ఈ సందర్భంగా కోరుతోంది.

ఎన్నికల సంఘంలో వివాదం– ఈసీ క్లారిటీ

ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల్లో ా×= కు సంబంధించిన నిర్ణయాలు, ఉత్తర్వులపై కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఇటీవల ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఒక నివేదికలో పేర్కొంది. దీనిని ఆధారంగా చేసుకొని ప్రతిపక్షాలు విమర్శలు చేయగా ఎన్నికల సంఘం ఈ ఆరోపణలపై స్పందించింది. రాజ్యాంగ సంస్థలో అధికారుల మధ్య విభిన్న అభిప్రాయాలు, సూచనలు ఉండటం సర్వసాధారణమేనని, సర్ ప్రక్రియ సహా ఎన్నికల సంఘం తీసుకున్న అన్ని నిర్ణయాలు అందరు సభ్యుల ఆమోదంతోనే తీసుకున్నట్లు ఈసీ స్పష్టం చేసింది.